# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

శుక్రవారం | 24 అక్టోబర్ 2025 | పేజీలు 8






# బీఆర్ఎస్ ఎక్కడ అని ప్రజలు టార్చ్ పట్టుకొని వెతుకుతుండ్రు

హైదరాబాద్ పెన్ పవర్: జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత 10 నుంచి 12 వేల ఓట్ల మెజార్టీతో గెలుస్తుందని మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. ఇవాళ బీఆర్ఎస్ ఇన్ చార్జీలకు ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో ఆయన దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్ ప్రభు త్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, సర్వే లన్నీ బీఆర్ఎస్ కు అనుకూలంగా ఉన్నాయని అన్నారు. దివంగత గోపీనాథ్ జూబ్లీహిల్స్ ప్రజల గుండెల్లో ఉన్నారని, అన్నివర్గాల ప్రజల నాయకుడిగా వరుస విజయాలు సాధించార ని చెప్పారు. రోజు రోజుకూ బీఆర్ఎస్ గ్రాఫ్ పెరుగుతుందని అన్నారు. బీఆర్ఎస్ ఎక్కడ అని ప్రజలు టార్చ్ పట్టుకొని వెతుకుతుండ్రు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ టికెట్ ను రౌడీకి ఇచ్చారని, ఆ పార్టీ పోటీలోనే లేదని అన్నారు.రెండున్నరేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధి కారంలోకి రాబోతోందని కేసీఆర్ అన్నారు. ముఖ్యంగా రైతులు కాంగ్రెస్ ప్రభుత్వంపై కోపంగా ఉన్నారని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేదని, ఈ విషయాన్ని ప్రతి ఇంటికీ వెళ్లి చెప్పాలని సూచించారు. చేసిన సర్వేలు అన్నింటిలోనూ 44 శాతానికి పాల్గొన్నారని చెప్పారు. కేటీఆర్ హరీష్ రావుని జూబ్లీహి ల్స్ నియోజకవర్గం పై సీరియస్ గా ఫోకస్ పెట్టాలని సూచన చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి, జీజగదీశ్ రెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి, గంగుల కమలాకర్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

## మూసారాంబాగ్ వద్ద మూసీపై
# పాత వంతెన కూల్చివేత



హైదరాబాద్ పెన్ పవర్: మూసీ నదిపై మూసారాంబాగ్ వద్ద ఉన్న పాత వంతెనను జీహెచ్ఎంసీ అధికారులు కూల్చివేశారు. ఇటీవల మూసీ వరదలకు పాత వంతెన పూర్తిగా దెబ్బతిని రవాణాకు అనుకూలంగా లేకపోవడంతో గత కొన్ని రోజులుగా రాకపోకలు నిలిపివేశారు. వరద కారణంగా వంతెనకు క్రాక్స్ రావడం, రెయిలింగ్ పెచ్చులూడి పోవడం, అక్కడక్కడా ఇనుపరాడ్లు తేలి ప్రమాదకర స్థితిలో ఉండటంతో జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు వంతెను పూర్తిగా పరిశీలించి మూసివేశారు. ట్రాఫిక్ పోలీసులు సైతం వంతెనపై రాకపోకలకు అనుమతులు నిలిపివేశారు. ఈ క్రమంలో ముందస్తుగా పాత వంతెనపై ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పూర్తిగా కూల్చివేస్తున్నారు. పాత వంతెన స్థానంలో కొత్తగా మరో వంతెన నిర్మాణానికి జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం ప్రతిపాదనలు సిద్ధం చేస్తోంది. ప్రస్తుతం అంబర్ పేట వైపు వెళ్లే వాహనాలను గోల్నాక వంతెన మీదుగా దారి మళ్లించారు. పాత వంతెన కూల్చివేతతో కాలినడకన వెళ్లే వారు ఇబ్బందులు పడుతున్నారు. కొత్త వంతెన పూర్తి చేశాకే పాత వంతెన తొలగించాలని కోరుతున్నారు

# సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి కవిత లేఖ



- గ్రూప్-1 పరీక్షను రద్దు చేయాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి కవిత లేఖ
- నియామకాల్లో రాష్ట్రపతి ఉత్తర్వులను ఉల్లంఘించారని ఆరోపణ
- ఈ అంశాన్ని సుమోటోగా స్వీకరించాలని సీజేఐకి విజ్ఞప్తి

హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణలో ఇటీవలే నియామక ప్రక్రియ పూర్తి చేసుకున్న గ్రూప్-1 పరీక్షపై తీవ్ర దుమారం రేగింది. ఈ పరీక్షను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాయడం సంచలనంగా మారింది. గ్రూప్-1 నియామకాల్లో భారీగా అవకతవకలు జరిగాయని, రాష్ట్రపతి ఉత్తర్వులను సైతం ఉల్లంఘించారని ఆమె తన లేఖలో తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు సుమోటోగా విచారణ చేపట్టి, తగిన చర్యలు తీసుకోవాలని కవిత తన లేఖ ద్వారా సీజేఐని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కొద్ది రోజుల క్రితమే హైదరాబాద్‌లోని శిల్పకళావేదికలో 562 మంది అభ్యర్థులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేసిన నేపథ్యంలో కవిత ఫిర్యాదు ప్రాధాన్యత సంతరించుకుంది.గ్రూప్-1 పరీక్షల మూల్యాంకనంలో తెలుగు మీడియం అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని పలువురు విద్యార్థులు తన దృష్టికి తీసుకొచ్చినట్లు కవిత వెల్లడించారు. ప్రశ్నాపత్రాల అనువాదంలో (ట్రాన్స్‌లేషన్) లోపాల వల్ల ప్రొఫెసర్లు, లెక్చరర్లు సమాధాన

-2 లో

## నా నిర్ణయం తప్పయితే
# చెప్పుతో కొట్టండి..




హైదరాబాద్ పెన్ పవర్: తాను నియోజక వర్గ అభివృద్ధి కోసమే సీఎంను కలిశాననిమాజీ మంత్రి, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస రెడ్డి అన్నారు. బాన్సువాడ పట్టణం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయనమాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనకు మంచి మిత్రుడని పేర్కొన్నారు. తాను తీసుకున్న నిర్ణయం తప్పయితే ఇప్పుడు ఎమ్మెల్యే పదవి నుంచి తప్పుకుంటానని చెప్పారు. తాను తీసుకున్న నిర్ణయం తప్పయితే చెప్పుతో కొట్టాలని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ గుర్తుతోనే ఎమ్మెల్యేగా గెలిచానని చెప్పారు. స్పీకర్ తీసుకునే నిర్ణయానికి కట్టుబడే ఉంటానని చెప్పారు.

# బోగస్ ఉద్యోగులపై ఫోకస్!..
## 25వ తేదీ కటాఫ్.. తర్వాత శాలరీస్ బంద్

- రంగంలోకి దిగిన ఇంటెలిజెన్స్ విభాగం
- ఆ లోగా ఆధార్ కార్డులు, బ్యాంక్ డిటెయిల్స్ ఇవ్వాలె
- లక్ష మంది బోగస్ ఉద్యోగులను గుర్తించిన త్రిమన్ కమిటీ
- ఏటా 1500 కోట్లు దుర్వినియోగమైనట్టు వెల్లడి

హైదరాబాద్ పెన్ పవర్: బోగస్ ఉద్యోగుల భరతం పట్టేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ నెల 25వ తేదీలోగా కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగాలు చేస్తున్న వారు తమ ఆధార్ కార్డులు, బ్యాంకు ఖాతాల వివరాలు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. లేని పక్షంలో జీతాలు బంద్ చేస్తామని హెచ్చరించింది. రాష్ట్రంలో ఎంత మంది ఉద్యోగులున్నారనే విషయాన్ని తేల్చేందుకు త్రీమన్ కమిటీ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో లక్ష మంది బోగస్ ఉద్యోగులున్నారని నివేదిక ఇచ్చింది. దాని ఆధారంగా సర్కారు చర్యలు ప్రారంభించింది. లోతుగా ఆరా తీసేందుకు

-2 లో



## బోగస్ ఉద్యోగులపై ఫోకస్!..

### 25వ తేదీ కటాఫ్.. తర్వాత శాలరీస్ బంద్

- మొదటి పేజీ తరువాయి

ఇంటెలిజెన్స్ విభాగాన్ని రంగంలోకి దించింది. ఏటా రూ. 1500 కోట్లు దుర్వినియోగం అయినట్టు త్రిమన్ కమిటీ తేల్చిన దరిమిలా.. ఆ డబ్బులు ఎవరికి చేరాయి.. అనే విషయాన్ని ఇంటెలిజెన్స్ విభాగం ఆరా తీయనుంది. రాష్ట్ర వ్యాప్తంగా కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ పద్ధతిన 4 లక్షల మంది ఉద్యోగులు పనిచేస్తున్నట్టు లెక్కలు చెబుతున్నాయి. నిజంగా అంత మంది పని చేస్తున్నారా..? వారంతా విధుల్లో ఉంటున్నారా..? అనే అంశంపై 25వ తేదీ తర్వాత క్లారిటీ రానుంది. ఓ వైపు నిధుల దుర్వినియోగంపై ఆరా తీస్తూనే ఇంకా లెక్కలు చిక్కని వారెవరైనా ఉన్నారా..? అనే విషయంపై ఇంటెలిజెన్స్ డిపార్ట్మెంట్ విచారణ చేయనుంది. ఏయే శాఖలో ఎంత మంది ఉద్యోగులున్నారనే అంశంపై ఇంటెలిజెన్స్ అధికారులు డిపార్టుమెంట్ల వారీగా ఆరా తీసి ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నారు.

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి కవిత లేఖ

- మొదటి పేజీ తరువాయి

పత్రాలను సరిగ్గా మూల్యాంకనం చేయలేకపోయారని, దీంతో మార్కుల్లో భారీ వ్యత్యాసాలు వచ్చాయని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని ఆమె తెలిపారు.అంతేకాకుండా, ప్రిలిమ్స్ పరీక్షకు ఒక హాల్ టికెట్ నంబర్, మెయిన్స్ పరీక్షకు మరో హాల్ టికెట్ నంబర్ కేటాయించడం కూడా అనేక అనుమానాలకు తావిస్తోందని విద్యార్థులు ఆరోపిస్తున్నట్లు కవిత పేర్కొన్నారు. ఈ మొత్తం వ్యవహారంపై న్యాయ విచారణ జరిపి, గ్రూప్-1 పరీక్షను రద్దు చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు

### 135 నామినేషన్ల అంగీకారం

హైదరాబాద్ పెన్ పవర్:జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మూడు పార్టీల ప్రధాన అభ్యర్థులతోపాటు 81 మంది వేసిన 135 నామినేషన్లను అంగీకరించారు. మిగతా వాటిని వివిధ కారణాలతో తిరస్కరించారు. గత ఎన్నికల్లో విజయం సాధించిన మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో ఈ ఉపఎన్నికలు అనివార్యమయ్యాయి. దీంతో ఈ స్థానాన్ని తామే దక్కించుకోవాలని గోపీనాథ్ భార్య సునితకు బీఆర్ఎస్ టికెట్ ఇచ్చింది. అయితే ఆమె చట్టబద్ధంగా భార్య కాదంటూ నామినేషన్ స్క్రూట్నీ టైంలో బాంబు పేల్చాడు గోపీనాథ్ మొదటి భార్య కుమారుడు. ఆయనకు తానే వారసుడిని అంటూ ప్రకటించడం సంచలనంగా మారింది. స్క్రూట్నీని నాటకీయ పరిణామాల మధ్య 17 గంటలపాటు నిర్వహించారు. ఇలా నిర్వహించిన స్క్రూట్నీలో 211 మంది అభ్యర్థులు వేసిన 321 నామినేషన్లను పరిశీలించారు. ఇందులో 81 మందికి చెందిన 135 మంది నామ పత్రాలకు మాత్రమే ఆమోదం తెలిపారు. మిగిలిన 130 మంది అభ్యర్థులకు చెందిన 186 నామినేషన్లు తిరస్కరించారు.ప్రభుత్వంపై ఆగ్రహంతో ఉన్న ఓయూ నిరుద్యోగ యువత, ట్రిపుల్ ఆర్ నిర్వాసితులు భారీగా వచ్చి నామినేషన్లు వేశారు. 211 మంది అభ్యర్థులు 321 నామినేషన్లు దాఖలు చేశారు. చాలా వరకు సరైన పత్రాలు లేకపోవడం, రూల్స్కు అనుగుణంగా లేని వాటిని అధికారులు తిరస్కరించారు.

# ఉచిత గుండె పరీక్షల శిబిరానికి విశేష స్పందన

పాములపాడు మండల కేంద్రంలో, గ్రామ సర్పంచ్ మేకల.భాగ్యమ్మ ఆధ్వర్యంలో కర్నూలు గౌరిగోపాల్ హాస్పిటల్ వారి ఉచిత గుండె పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. కర్నూలు గౌరీ గోపాల్ హాస్పిటల్ నుండి వచ్చిన వైద్య బృందం వారు వచ్చిన రోగులకు గుండె వైద్య నిపుణులు డాక్టర్.ప్రణయ మొలక గుండె సంబంధించిన బీపీ టెస్ట్ లు, షుగర్ టెస్ట్ లు, గుండె సంబంధించిన రోగులకు ఛాతీలో నొప్పి, గుండె దడ, మరియు, ఈసీజీ, యాంజియో గ్రామ్ పరీక్షలు నిర్వహించారు. నడుస్తున్నపుడు ఆయాసం వచ్చిన కానీ, ఛాతీలో నొప్పి ఉన్న కానీ, వారందరికీ తగిన విధంగా పరీక్షలు చేసి తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు.



ఈ సందర్భంగా గౌరీ గోపాల్ హాస్పిటల్ డాక్టర్.ప్రణయ మాట్లాడుతూ జాగ్రత్తలు, సూచనలు ముఖ్యంగా ధూమపానం (మత్తు) ఆల్కహాల్ కి యువత దూరంగా ఉండాలన్నారు. ఇప్పుడు ఉన్న సమాజంలో చాలా చోట్ల యాక్సిడెంట్లు, మరియు రోడ్డు ప్రమాదాలు జరుగుతూ ఉన్నాయన్నారు. యువత మత్తు పదార్థాలు, ధూమపానం వల్ల జరిగే నష్టాలు మరియు కుటుంబాలు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు.

ప్రతి ఒక్కరు ఆయిల్ ఫుడ్ నీ తక్కువ తీసుకొవాలన్నారు. కొలెస్ట్రాల్ ఎక్కువ ఉన్న కూడా ఈ గుండె కు హానికరంగా ఉంటుందన్నారు. నడుస్తున్నపుడు ఛాతీలో నొప్పి వచ్చినపుడు కూడా ఈ సమస్య ఉంటుందన్నారు. గుండె దడ మరియు ఇలాంటివి వచ్చినప్పుడు మనం భయపడకూడదని ధైర్యంగా ఉండాలన్నారు.

ప్రతి రోజు కనీసం 6 లీటర్ల నీరు తీసుకోవాలన్నారు. ప్రతి రోజు యోగ, వాకింగ్ నడక వలన అన్ని అవయవాలు కూడా చాలా మెరుగ్గా పనిచేస్తాయన్నారు. గుండె సంబంధించిన రోగులకు సిగరెట్లు, ఇతరత్ర చెడు అలవాట్ల వలన, ఏమి ఉన్న కానీ ఊబకాయం వలన, రోజు వ్యాయామం చేగోడం వలన, మాంసాహారాలు తగిన మోతాదులో తీసుకోకపోవడం వలన, వాటి వలన అధికంగా కొవ్వు పేరుకొని, ఈ గుండెకు హని కలిగిస్తాయన్నారు. కాబట్టి ఇప్పుడు ఉన్న రోజుల్లో ఎక్కువ గుండె, హార్ట్ ఎటాక్. వలన చిన్న పెద్దా తేడా లేకుండా వస్తున్నాయన్నారు. మనం రోజు చేసే పనుల అధిక వత్తిడి వలన ఆరోగ్యం గురించి పట్టించుకోకపోవడంతో అనారోగ్యం పాలవుతారు అన్నారు. మనం మన శరీరానికి కొంచెం నిద్ర కూడా చాలా అవసరం అని, వత్తిడికి గురికాకుండా ఉండాలన్నారు. మనము ప్రతిరోజూ మంచినీళ్లు బాగా త్రాగాలని, తగిన వ్యాయామం చేయాలని సలహాలు, సూచనలు చెప్పడం జరిగింది. ఈరోజు వైద్య శిబిరానికి చాలా మంది వచ్చి వారి అనారోగ్య సమస్యలు వైద్యులకు చూపించుకోవడం జరిగింది. ఏమైనా టెస్ట్ ల ద్వారా గుండె సంబంధిత రోగం ఎక్కువ అనిపించిన వారికి కర్నూలు గౌరీ గోపాల్ హాస్పిటల్ కి రెఫర్ చేయడం జరిగింది. ఈ క్యాంపులో మండల ప్రజలు తమ ఆరోగ్యాలను చూపించుకోవడం, మరియు చాలా మంచి స్పందన రావడం జరిగిందని డాక్టర్.ప్రణయ అన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేకల భాగ్యమ్మ కుమారుడు %డ% నాయకులు- ఏ.రాజశేఖర్, టైలర్ వెంకటస్వామి, ఆయుర్వేద హాస్పిటల్ అటెండర్ మేకల.రవి, కర్నూలు గౌరీ గోపాల్ హాస్పిటల్ స్టాఫ్ నర్సులు- ప్రియాంక, హరిత, శిరీష, మార్కెటింగ్ మేనేజర్-మురళీమోహన్, పాల్గొన్నారు.

## ప్రియుడితో కలిసి భర్తను హతమార్చిన భార్య




హైదరాబాద్ పెన్ పవర్:కామారెడ్డి జిల్లాలో ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసిన ఘటన కలకలం రేపింది. ఈ నెల 16న గాంధారి శివారులో గుర్తు తెలియని మృతదేహం లభించడంతో పోలీసులు విచారణ చేపట్టారు. మేడ్చల్ మల్కాజ్ గిరికి చెందిన నరేష్ భార్య నవనీత, ఆమె ప్రియుడు ఆంజనేయులు కలిసి నరేష్‌కు ఫుల్ గా మద్యం తాగించి హత్య చేసి, మృతదేహాన్ని పెట్రోల్ పోసి కాల్చి కాలువలో పడేసినట్లు ఎస్పీ రాజేష్ చంద్ర వెల్లడించారు. నిందితులను హైదరాబాద్‌లో అరెస్ట్ చేశారు.

## భారీ వర్షాలు, పిడుగులు పడే అవకాశాలు

### మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
### నకరికల్లు తహశీల్దారు కె.పుల్లారావు వెల్లడి

హైదరాబాద్ పెన్ పవర్:నకరికల్లు తహశీల్దారు కె.పుల్లారావు గురువారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారీ వర్షాలు, పిడుగులు పడే అవకాశాలు ఉన్నాయి కనుక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వాతావరణ శాఖ పిడుగులతో కూడిన భారీ వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయని తెలిపినట్లు ఆయన చెప్పారు. కావున మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. రైతులు చేలల్లో కరెంటు పనులు చేయడం కాని, మోటర్ల దగ్గరకు వెళ్ళడం కాని చేయవద్దని సూచించారు. రోజు వారి కూలీలు వర్షం పడుతుందని చెట్ల క్రిందకు వెళ్ళవద్దని తెలిపారు. పిడుగులు పడే అవకాశాలు ఉన్నాయి కనుక ప్రజలు కూడా చెట్ల క్రిందకు వెళ్ళవద్దని తెలిపారు. అత్యవసర పరిస్థితులలో మాత్రమే బయటకు రావాలని కోరారు.

# డ్రగ్స్ నిర్మూలనకు అందరూ సహకరించాలి

**ఆకట్టుకున్న రంగవల్లుల పోటీలు**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**హైదరాబాద్ పెన్ పవర్:**డగ్స్ ను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ప్రారంభించి ఐదు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మహిళలు, పిల్లలు దివ్యాంగులు %�d% వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో విభిన్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మహిళలకు, కళాశాల విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను తెలియపరిచే రంగోలీ పోటీలు నిర్వహించారు. కరీంనగర్ క్లబ్ వద్ద రోడ్డుపై ఏర్పాటుచేసిన ఈ రంగోలీ పోటీలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డ్రగ్స్ వల్ల యువత, విద్యార్థులు జీవితాన్ని అంధకారంలోకి నెట్టుకుంటున్నారని అన్నారు. డ్రగ్స్ అనర్థాలపై అవగాహన కల్పించేందుకు వినూత్న రీతిలో జిల్లాలో రంగోలి, వాల్ పెయింటింగ్ వంటి కార్యక్రమాలు, అవగాహన సదస్సులు ఏర్పాటు చేశామని తెలిపారు. మత్తు పదార్థాల వాడకాన్ని పూర్తిగా నిర్మూలించి డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని కోరారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై 27 మంది మహిళలు వేసిన రంగవల్లులు ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో సిడిపిఓలు సబిత, నర్సింగరాణి, సుగుణ, శ్రీలత, కమ్యూనిటీ ఎడ్యుకేటర్ తిరుపతి, ఎన్ ఎం బి ఏ కమిటీ సభ్యులు పెండ్యాల కేశవరెడ్డి, మర్రి రాజేందర్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను తనిఖీ చేసిన కడప ఆర్ జే డి



**హైదరాబాద్ పెన్ పవర్:**కడప రీజినల్ జాయింట్ డైరెక్టర్ సామయేలు గురువారం నాడు చాగలమర్రి మండలంలోని బాలుర ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, లను ఆకస్మిక తనిఖీ నిర్వహించడం జరిగింది. విజిట్ లో భాగంగా స్కూల్లలో ఉన్న అసైన్మెంట్ బుక్స్ ఎఫ్ –1,ఎఫ్ –2 లను పరిశీలించి కరెక్షన్ ను వీలైనంత త్వరగా పూర్తిచేసి మార్క్స్ నమోదు చేయాలని ఆదేశించారు.రాబోయే సుమ్మాటివ్ అసెస్మెంట్ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాలని వారికి ప్రత్యేక పునరావృత తరగతులు నిర్వహించి ప్రతి విద్యార్థి కూడా మంచి ఫలితాలు సాధించేలా చేయాలని సూచించారు. అలాగే మధ్యాహ్న భోజన కార్యక్రమం ను కూడా పరిశీలించి ఆహారం నాణ్యత, శుభ్రత మరియు వంట ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.విద్యార్థులకు సరైన పోషక ఆహారం అందించాలని నాణ్యతను కచ్చితంగా పాటించాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థుల యొక్క హాజరు, పాఠ్య ప్రగతి, శుభ్రత మరియు పాఠశాల పర్యావరణం లను ఆయన సమీక్షించారు. ఉపాధ్యాయులు సమయపాలనతో బోధనా కార్యక్రమాలు కొనసాగించాలని విద్యార్థుల లర్నింగ్ ఔట్ కమ్స్ పెంపొందించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పాఠశాల సిబ్బందిని వారు చేసే కృషిని అభినందిస్తూ ఎఫ్ ఏ –1, ఎఫ్ ఏ –2 మరియు ఎస్ ఏ –1 రికార్డులను సక్రమంగా నవీకరించుకోవాలని అదేవిధంగా మధ్యాహ్న భోజన నాణ్యతను నిరంతరం పర్యవేక్షిస్తూ విద్యార్థులను ఎస్ ఏ పరీక్షలకు సమర్థంగా సిద్ధం చేయాలని పాఠశాల సిబ్బందిని సూచించారు. ఈ కార్యక్రమంలో చాగలమర్రి మండల విద్యాధికారులు అనురాధ, న్యామతుల్లా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మరియు బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

# కార్మికుల సమ్మె డిమాండ్ల పరిష్కారం చేయాలి

**హైదరాబాద్ పెన్ పవర్:**
అల్లూరి జిల్లా అరకులోయ మండలం అరకులోయ సిహెచ్ సి లో పనిచేస్తున్న 39 మంది శానిటేషన్ వర్కర్స్ తమ హక్కులు సాధించుకోవడానికి కార్మికులు చేస్తున్న సమ్మె విజయవంతం కావాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కిండంగి రామారావు సంపూర్ణ మద్దతు తెలిసారు

కార్మికుల సమ్మె డిమాండ్లు పరిష్కారం చేయడం కోసం కాంట్రాక్ట్ నిర్లక్ష్యం సరైనది కాదు అలాగే 2024 నవంబర్ నెలలో విడుదల చేసిన జీవో ప్రకారం 18600 వేతనాలు చెల్లించాలని కొత్తగా జ్వాయిన్ అయినా శానిటేషన్ వర్కర్లకు పిఎఫ్ నెంబర్ ఇవ్వాలని టెండర్స్ విధానం రద్దు చేయాలని డ్యూటీ షార్ట్ ఇవ్వాలని జాతీయ సెలవులు వర్తింప చేయాలని ప్రతి నెల మొదటి వారంలో జీతాలు చెల్లించాలని కార్మికులకు రెస్ట్ రూమ్ కేటాయించాలని అదనపు పనులు చేయించరాదని షిఫ్ట్ డ్యూటీ కేటాయించాలని సేఫ్టీ పరికరాలు ఇవ్వాలని ఇతర సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు అనేక సంవత్సరాలు పనిచేస్తున్న కార్మికులకు శ్రమను గుర్తించకుండా వెట్టి చాకరి చేయించుకోవడం సరైనది కాదు కార్మికుల సంక్షేమం కార్మికుల హక్కులు అమలు చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు పేరుతో తమ బాధ్యతనుండి తప్పుకోవడం వలన ఏజెన్సీ ప్రాంతంలో సకాలంలో కార్మికుల సమస్య పరిష్కారం కావడం లేదు రోగులకు సకాలంలో వైద్యం అందడం లేదు ఇటువంటి పరిస్థితుల్లో తక్షణమే కార్మికుల సమస్యలు పరిష్కారం చేసి మెరుగైన వైద్యం అందించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.,

# హైదరాబాద్ లో శాంతిభద్రతలు క్షీణించాయి

**బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు**

**హైదరాబాద్ పెన్ పవర్:**
గోరక్ష సేవకుడు ప్రశాంత్ పై కాల్పులు జరగడం అమానుషమని బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు అన్నారు. గత కొన్నాళ్లుగా ఇలాంటి సంఘటనలు జరుగుతూనే ఉన్నాయి. ప్రస్తుతం అతని ఆరోగ్య పరిస్థితి విషమంగానే ఉందని సర్జరీ చేయాలని వైద్యులు చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటినుండి మజిలీస్ ఆగడాలు మితిమీరిపోయాయి. హైదరాబాదులో శాంతి భద్రతలు క్షీణించాయి. పోలీసులు, నిఘా వ్యవస్థ విఫలమైందని ఈ ఘటనతో మరోసారి తెలిసింది. గోరక్ష సేవకులకు ప్రభుత్వం పోలీసులు రక్షణ కల్పించాలని అన్నారు.

# నేరెళ్ల వాగులో రిస్క్యూ సిబ్బంది, స్థానిక పోలీస్ సిబ్బంది గాలింపు..



**హైదరాబాద్ పెన్ పవర్:**నెల్లూరు జిల్లా జలదంకి మండలం ఛామదల గ్రామానికి చెందిన దంపూరు మల్లికార్జున (45) చామదల గ్రామం నుండి బైక్ పై కావలి కి వెళ్లేందుకు తన బైక్ పై నేరెళ్ల వాగు దాటేందుకు కదలడంతో బైక్ అదుపు తప్పింది. దీంతో బైక్ తోపాటు.. మల్లికార్జున కూడ సప్తా పై నుండి వాగులో పడిపోయారు..లి

జలదంకి ఎస్సై సయ్యద్ లతీ ఫున్నిసా ఘటన స్థలానికి చేరుకుని తన సిబ్బందితో గాలింపు చర్యలు చేపట్టారు.. ఫలితం లేకపోవడంతో రిస్క్యూ టీం ను రప్పించి వారి సహాయంతో పోలీస్ సిబ్బంది కలిసి మృతదేహాన్ని బయటకు తీశారు.. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు..

కుటుంబ యజమాని మృతి చెందడంతో భార్య గోవిందమ్మ కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. వీరికి ఒక పాప ఉంది. భర్త సంపాదనతో ఇల్లు గడుస్తున్న తరుణంలో ఇలాంటి ఉపద్రవం వచ్చి పడిందని వారు రోదిస్తుండడం అక్కడ వారిని కలిసి వేసింది..

# విశాఖ స్టీల్ ప్లాంట్ కాంట్రాక్ట్ కార్మికుల తొలగింపు

**హైదరాబాద్ పెన్ పవర్:** స్టీల్ ప్లాంట్ యాజమాన్యం తాజగా తాజాగా 500 మంది కాంట్రాక్ట్ కార్మికులను తొలగించింది. ఇప్పటికే 5 వేల మంది కార్మికులు ఉద్యోగాలు పోయి రోడ్డున పడ్డారు. మరో వెయ్యి మంది కాంట్రాక్టు కార్మికుల తొలగింపుకు సన్నాహాలు జరుతున్నాయని సమాచారం. యాజమన్యం తీరుపై కార్మిక సంఘాలు తీవ్రంగా మండిపడుతున్నాయి.

# అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు



**హైదరాబాద్ పెన్ పవర్:** పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని గురువారం నాడు పోలీసు పరేడ్ గ్రౌండ్ నందు విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించినట్లు కరీంనగర్ పోలీసు కమీషనర్ సీపీ గౌష్ ఆలం తెలిపారు. నగరంలోని పలు పాఠశాలల విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ఓపెన్ హౌస్ ద్వారా విద్యార్థులకు పోలీసు వ్యవస్థ పనితీరు, విధి నిర్వహణలో ఉపయోగించే వివిధ పరికరాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా, డాగ్ స్క్వాడ్ (పోలీసు జాగిలాలు), ఆయుధాలు, అన్ని రకాల తుపాకులు, అల్లర్ల నియంత్రణకు వినియోగించే స్మోక్ గన్, షెల్స్, బాంబు నిర్వీర్య విభాగం యొక్క పని విధానాన్ని వివరించారు. అలాగే, డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్లు, పోలీసులు వినియోగించే కమాండ్ కంట్రోల్ వాహనం, అల్లరిమూకలను చెదరగొట్టేందుకు వినియోగించే స్మోక్ షెల్స్ ను పేల్చేందుకు వీలుగా వుండే వజ్ర వాహనంతో పాటు ప్రదర్శనలో ఉంచారు. షీ టీం, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్, యాంటీ నార్కోటిక్ సెల్, ట్రాఫిక్ విభాగానికి సంబంధించిన స్టాల్స్‌ను ఏర్పాటు చేసి, విద్యార్థులకు వాటి గురించి పూర్తి వివరాలు అందించారు. సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నేరం జరిగినట్లయితే వెంటనే ఫిర్యాదు చేసే విధానాలు తెలిపే స్టాల్‌ను విద్యార్థులు ఆసక్తిగా సందర్శించారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో ప్రజలను భాగస్వామ్యం చేసే ఉద్దేశ్యంతో అక్టోబర్ 31వ తేదీ వరకు పలు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పోలీస్ కమీషనర్ శ్రీ గౌష్ ఆలం తెలిపారు. ఈ వారోత్సవాలను విజయవంతం చేయడానికి ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు ఈ పోటీలలో కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి కనిపించడం లేదా ?

**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్రంలో దాదాపు తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఏర్పడి 18 నెలల కాలంలో అభివృద్ధికి తిరుగులేదనీ నిరూపించిన నాయకుడు సియం చంద్రబాబు అని డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సూపర్ సిక్స్ పథకాలతో కూటమి దూసుకుపోతుందన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వము ఏర్పడినప్పటి నుండి ఎన్టీఆర్ భరోసాను రూ. 4వేలు పెంచి ఇచ్చిందన్నారు.అదే విధంగా ఎంతమంది పిల్లలు ఉంటే అంతమంది పిల్లలకు తల్లికి వందనం పథకం కింద అందరి విద్యార్థులకు తల్లికి వందనం పథకం ను వర్తింపజేయడం జరిగిందన్నారు.అదేవిధంగా అన్నదాత సుఖీభవ మొదటి విడుత కింద ఎంత మంది రైతులు ఉంటే అంత మంది రైతులకు అన్నదాత సుఖీభవ డబ్బులు వేయడం జరిగిందన్నారు.అలాగే ఇంటిలో ఉన్న మహిళలకు సంవత్సరానికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేయడం జరిగిందనీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన ఏ కార్డు ఉన్న రాష్ట్రంలో ఎక్కడికైనా ఆర్టీసీ బస్సులో ప్రయాణించే స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. పక్క రాష్ట్రంలో జిల్లాకే పరిమితయితే సీఎం చంద్రబాబు నాయుడు ఏకంగా రాష్ట్ర మొత్తం తిరిగిందుకు మహిళలకు స్త్రీ శక్తి పథకం అందించడం జరిగిందన్నారు. అదేవిధంగా మత్స్యకారులకు ఆర్థిక సాయం చేయడం జరిగిందనీ, ఆలయాల్లో ధూప నైవేద్యాలు కోసం అర్చకులకు కనీస వేతనము రూ. 15, 000 పెంచడం, గీత కార్మికులకు మద్యం దుకాణాల్లో 10 శాతం కేటాయించడం జరిగిందన్నారు. అదేవిధంగా మన మసీదుల్లో ఇమాములకు 10000, మోసంలకు 5000 ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలోని చేనేతలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందించిన ఘనత సీఎం చంద్రబాబుకి దక్కిందని, . అలాగే అన్న క్యాంటీన్ల అన్న క్యాంటీన్ ద్వారా 5 రూపాయలకే భోజనం అందించడం జరుగుతుందని, నిరుపేదలను దృష్టిలో ఉంచుకుని గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు స్థలాలను ప్రజలకు అందించాలని యూరియా కొరత రాకుండా ఎప్పటికప్పుడు సమాచారం తీసుకుని యూరియా కొరత లేకుండా అలాగే ప్రస్తుత కాలం డ్రోన్లు ఉపయోగం ఉండడంతో రూ. 8లక్షల సబ్సిడీతో అందించడం జరిగిందన్నారు.రాష్ట్రం ఎంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఉద్యోగస్తులు కోరిక మేరకు ఒక డిఏను దీపావళి కానుకగా సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించడం ఎంతో హర్షించదగ్గ విషయం అన్నారు. వైసిపి ఐదేళ్ల ఆర్థిక విధ్వంసం నుండి ఇప్పుడిప్పుడే రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న సీఎం చంద్రబాబు నాయుడుని చూసి ఓర్వలేకే సోషల్ మీడియాలో ఇష్టానుసారంగా పని పాట లేకుండా చాలా పోస్టులు పెడుతున్నారని, అలాంటి వాళ్లను నమ్మే స్థితిలో లేరని సూర్యనారాయణ రెడ్డి అన్నారు

# భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండండి

**హైదరాబాద్ పెన్ పవర్:** బద్వేల్ నియోజకవర్గ వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు నియోజకవర్గం లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బద్వేలు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ,టీడీపీ ఇన్‌చార్జ్ రితేష్ రెడ్డి కోరారుబద్వేల్ నియోజకవర్గం వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలతో ఆకాశం మేఘావృతమై అక్కడక్కడ ఉరుములు మెరుపులు ఈదురు గాలులతో భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తుండడం వలన సంభవించే ప్రమాదాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజయమ్మ సూచించారు.వాగులు, వంకలు, చెరువులు, నదులు ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉన్నందున అధికారుల సూచనల మేరకు లోతట్టు ప్రాంత ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలన్నారు. ముఖ్యంగా ప్రజలు వాగులు వంకలు ఉదృతంగా ప్రవహించేటప్పుడు రోడ్లు దాటడం చెట్ల కింద నిలబడటం, విద్యుత్ తీగల కింద ఉండడం చేయరాదన్నారు. రోడ్లపై నీరు ప్రవహించేటప్పుడు సైడ్ కాలవల దగ్గర ప్రజలందరూ తగు జాగ్రత్తలు పాటించాలన్నారు.ప్రజలు అవసరమైతే తప్ప బయటకు రావద్దని సూచించారు. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తినప్పుడు మీకు దగ్గరలో ఉన్న సంబంధిత అధికారులకు గాని పార్టీ నాయకులకు గానీ తెలియజేయాలని సూచించారు.

## మండల స్థాయి క్రీడల్లో వేంపెంట జెడ్పీహెచ్ఎస్ విద్యార్థుల సత్తా చాటారు



**హైదరాబాద్ పెన్ పవర్:** మండల కేంద్రమైన పాములపాడులో నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీలలో వేంపెంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యద్భుత ప్రతిభ కనబరిచారని హెచ్ఎం- ఎం.రఫిక్ అహ్మద్ తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ (కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, అథ్లెటిక్స్) వంటి వివిధ క్రీడలలో చురుకుగా పాల్గొన్న పాఠశాల విద్యార్థులు, తమ క్రీడా నైపుణ్యంతో 4 గురు కబడ్డీ ఆట లో జిల్లా స్థాయి పోటీలకు విజేతలుగా నిలిచారన్నారు.

జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు దిలీప్, చందు, నాని, తెస్సాలోనియా ల

విజయ పరంపరపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.రఫీక్ అహ్మద్ హర్షం వ్యక్తం చేశారు. క్రీడల్లో విద్యార్థులను ప్రోత్సహించిన వ్యాయామ ఉపాధ్యాయులు ఎం.మహబూబ్ బాషా కృషిని, ఉపాధ్యాయ బృందం సహకారాన్ని కొనియాడారు. జిల్లా స్థాయిలో కూడా విజయం సాధించి, పాఠశాల మరియు మండలానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు.

మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారులను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పాఠశాల కమిటీ సభ్యులు అభినందించారు. ఈ విద్యార్థుల అభినందన కార్యక్రమంలో జిల్లా పరిషత్ హైస్కూలు ఉపాధ్యాయులు సుర. రంగారెడ్డి, పెద్ద చెన్నయ్య, నాగరాజు, రికార్డ్ అసిస్టెంట్ పల్లె శేఖర్, తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## తుని బాధితురాలితో మాట్లాడిన మహిళా కమిషనర్ రాయపాటి శైలజ

**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్ర మహిళా కమిషన్ రాయపాటి శైలజ గురువారం నాడు తుని అత్యాచారయత్న బాధితురాలితో వాట్సప్ వీడియో కాల్ ద్వారా మాట్లాడి ధైర్యం చెప్పారు. - నిందితుడి ఆత్మహత్య నేపథ్యంలో స్థానికంగా వచ్చే వత్తిళ్ళకు భయపడొద్దని బాధిత విద్యార్థిని తల్లికి చెప్పారు. బాలిక ఆరోగ్యం, చదువు విషయంలో మహిళా కమిషన్ అన్నివిధాలా అండగా ఉంటుందని రాయపాటి శైలజ హామీ ఇచ్చారు. ఈ ఘటనపై ప్రభుత్వం నుంచి వేగవంతమైన స్పందన రావడం హర్షణీయం. మైనర్ బాలికలు, మహిళలపై అఘాయిత్యాలు జరిగినప్పుడు రాజకీయ ప్రస్తావనల్ని పక్కనపెట్టి మానవీయకోణంలో బాధితుల్ని ఆదుకోవడం సామాజిక బాధ్యత అని అన్నారు. బాధిత విద్యార్థిని ఆరోగ్యంగా కోలుకునే వరకు మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది పర్యవేక్షణ ఉండాలంటూ కాకినాడ పీడీకి ఆదేశాలు ఇచ్చారు. విద్యార్థినిని ప్రస్తుతం చదివేచోటు నుంచి వేరే పాఠశాలకు మార్పిస్తామని కలెక్టర్ చెప్పినట్లు బాధితురాలి తల్లికి చెప్పారు. బాధిత కుటుంబానికి సొంతింటితో పాటు ఆర్థిక ఉపాధితోడ్పాటుకు ప్రభుత్వానికి మహిళా కమిషన్ నుంచి సిఫార్సు చేస్తామని చెప్పారు.

## అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల గా బాధ్యతలు స్వీకరించిన గరిమా అగ్రవాల్

### ఇంచార్జ్ కలెక్టర్ గా సైతం

### సెలవులో వెళ్లిన కలెక్టర్ ఎం. హరిత



**రాజన్న సిరిసిల్ల: పెన్ పవర్:**జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా గరిమా అగ్రవాల్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ముందుగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయానికి అదనపు కలెక్టర్ చేరుకోగా, అదనపు కలెక్టర్ రెవెన్యూ గడ్డం నగేష్ పుష్ప గుచ్చం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తన ఛాంబర్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా గరిమా అగ్రవాల్ బాధ్యతలు స్వీకరించారు.కలెక్టర్ ఎం. హరిత సెలవుపై వెళ్లగా, ఇంచార్జి కలెక్టర్ గా సైతం గరిమా అగ్రవాల్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు జిల్లా అధికారులు కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఏవో రామ్ రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## నారాయణరావు మృతదేహానికి పోస్టు మార్టం పూర్తి

**హైదరాబాద్ పెన్ పవర్:**తుని అత్యాచారం కేసు నిందితుడి మృతదేహానికి పోస్టుమార్టం పూర్తి అయింది. మృతదేహాన్ని తీసుకువెళ్లడానికి కుటుంబసభ్యులు ముందుకురాలేదు. మృతుడికి ఇద్దరు భార్యలు వున్నారు. మృతదేహాన్ని తీసుకువెళ్లడానికి ఇద్దరు భార్యలు అంగీకరించలేదు. ఎవరూ రాకపోవడంతో పోలీసులు మృతదేహాన్ని మార్చురీలో ఉంచారు.

## బద్వేలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పరామర్శ

**హైదరాబాద్ పెన్ పవర్:**గోపవరం మండలం వడ్డే అగ్రహారానికి చెందిన మాజీ జెడ్పిటిసి వేముల రమణయ్య కుమారుడు వెంకటేష్ ఇటీవల మరణించారు. మరణ వార్త తెలుసుకుని బద్వేల్ మాజీ శాసన సభ్యురాలు కే విజయమ్మ గురువారం వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను వెంకటేష్ మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్తూ అన్ని విధాలా ఆదుకుంటామని అభయమిచ్చారు.ఈ కార్యక్రమంలో గోపవరం జడ్పిటిసి జయరాం రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి ఎంపీపీ కొండయ్య వైస్ ఎంపీపీ రామ్మోహన్ రెడ్డి గోపవరం సొసైటీ అధ్యక్షుడు టెంకాయల నాయుడు మల్లెకొండ చైర్మన్ మల్లెం కొండయ్య .. టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజెన్ల హక్కుల రక్షణకు కృషి



**జగిత్యాల పెన్ పవర్:**సీనియర్ సిటిజెన్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి, వారి హక్కుల పరిరక్షణకు కృషి చేస్తున్నామని తెలంగాణ అల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ అన్నారు.గురువారం జిల్లా కేంద్రం లోని సీనియర్ సిటిజెన్స్ కార్యాలయంలో టాస్కా జిల్లా స్థాయి సమావేశం జరిగింది.ఈ సందర్భంగా సీనియర్ సిటిజెన్స్ రాష్ట్ర సంఘానికి ఏకగ్రీవంగా రాష్ట్ర కార్యదర్శి గా ఎన్నికయిన మాజీ మున్సిపల్ చైర్మన్ జీ. ఆర్. దేశాయ్ కి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గా ఎన్నికయిన రిటైర్డ్ తహసీల్దార్ పి. హన్మంత్ రెడ్డి లకు పౌర సన్మానం నిర్వహించారు.ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ వృద్ధుల సమస్యల పరిష్కారం, సంక్షేమము కోసం ప్రత్యేకంగా సీనియర్ సిటిజెన్స్ కమిషన్ వేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. ఆ కమిషన్ చైర్మన్ గా తమ రాష్ట్ర అధ్యక్షులు పి. నర్సింహా రావు ను నియమించాలన్నారు.వృద్ధ తల్లిదండ్రులను నిరాదరించే ఉద్యోగుల వేతనాల లో నుంచి ప్రతి నెల 10శాతం మినహాయించి ఆ తల్లిదండ్రులకు అందజేసేలా చట్టం తెస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడం పట్ల తమ అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాతం, ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, ఎం.డీ. యా కూబ్,కోశాధికారి వెల్ ముల ప్రకాష్ రావు, ఆర్గనై జింగ్ కార్యదర్శులు పి. అశోక్ రావు, కే. సత్యనారాయణ,పట్టణ అధ్యక్షులు మానాల కిషన్, బీసీ మహిళా జేవిసి అధ్యక్షురాళ్లు కస్తూరి శ్రీమంజరి, గంగము జలజ, సీనియర్ సిటిజెన్స్ మహిళా కార్యదర్శి బి. కరుణ, మండల అధ్యక్షురాలు రాధ, మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షులు కొక్కుల ఆంజనేయులు,మైనారిటీ నేతలు జాఫర్, యాకూబ్ హుస్సేన్, సయ్యద్ యూసుఫ్, వజీర్, ఉమ్మడి జిల్లా విద్యార్థి జేఏసీ అధ్యక్షులు ధోనూరి భూమాచారి, వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల, కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# గరుడవారధిపై సూచిక బోర్డులు ఏర్పాటు చేసి, చక్కగా నిర్వహణ చేయండి.

**హైదరాబాద్ పెన్ పవర్:**గరుడవారధిపై సూచిక బోర్డులు ఏర్పాటు చేసి, డివైడర్ల మధ్య మొక్కల నాటి పచ్చదనం పెంచి చక్కగా నిర్వహణ చేయాలని స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య స్మార్ట్ సిటీ అధికారులు, ఆఫ్కాన్స్ సంస్థ ప్రతినిధులను ఆదేశించారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో భాగంగా నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై గురువారం అధికారులు, ఆయా సంస్థల ప్రతినిధులతో మేనేజింగ్ డైరెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. గరుడ వారధి, ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్, తదితర ప్రాజెక్ట పురోగతిని ఆయా సంస్థల ప్రతినిధులు వివరించారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ గరుడవారధి రోడ్ల నిర్వహణ బాగా ఉండాలని, అలాగే ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. గరుడవారధి కింద డివైడర్ల మధ్య, కూడళ్లలో పచ్చదనం పెంచేలా మొక్కలు నాటాలని ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. నగరంలో ఏర్పాటు చేస్తున్న సిసి కెమెరాల పనులు డిసెంబర్ నెల లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, స్మార్ట్ సిటీ జీ. ఎం. చంద్రమౌళి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, ఈ.ఈ. రవి, డిసిపీ ఖాన్, డి.ఈ.లు రాజు, శిల్ప, ఏసీపీ లు మూర్తి, మధు,ఉద్యానవన శాఖాధికారి హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత్ సింగ్ ను పరామర్శించిన ఎంపి అరవింద్, ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి

**హైదరాబాద్ పెన్ పవర్:** యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రశాంత్ సింగ్ ను భాజాపా ఎంపీ ధర్మపురి అరవింద్, భాజాపా ఎమ్మెల్యే శాసనసభపక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి లు పరామర్శించారు. శరీరం నుండి బుల్లెట్ ను తొలగించి చికిత్స అందిస్తున్నట్లు వైద్యులు చెప్పినట్లు ధర్మపురి అరవింద్ తెలిపారు.ప్రశాంత్ సింగ్ ఆరోగ్య పరిస్థితి క్రమక్రమంగా మెరుగవుతుందని నాలుగైదు రోజుల్లో డిశ్చార్జ్ చేయనున్నట్లు వెల్లడించారు. గో రక్షకుడిగా ఉన్న ప్రశాంత్ సింగ్ పై కాల్పులు జరగడం చూస్తుంటే రాష్ట్రంలో శాంతిభద్రతలు దెబ్బతిన్నట్లు తెలిపారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం, ముస్లిం ఓటర్లు జూబ్లీహిల్స్ లో ఓటు వేయరనే భయంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఘటనపై ఇప్పటివరకు స్పందించలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సెక్యులరిజం అనే భావన నుండి బయటకు రావాలని లేకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బెదిరించే నైజం ఉంది కానీ గోరక్షకుడిగా ఉన్న ప్రశాంత్ సింగ్ కు అలాంటి వ్యక్తిత్వం లేదని అసత్య ప్రచారాలు మానుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణిచాయనడానికి ఇటీవల జరుగుతున్న ఘటనలే నిదర్శనమని అన్నారు. హిందువులపై జరుగుతున్న దాడి విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించకపోవడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధి ఏంటో అర్థం అయిందని అన్నారు. మజ్లీస్ అండదండలతో రౌడీ షీటర్లు రెచ్చిపోతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. వెంటనే ముఖ్యమంత్రి ఈ ఘటనలపై సమీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. షేర్వానీ చాటున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని నడపడం సిగ్గుచేటని, ఈ ఘటనపై సత్వరమే చర్యలు తీసుకోని పక్షంలో పెద్ద ఎత్తున ధర్నాలు మంత్రుల ఇళ్ల ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు.

పెన్ పవర్

24 శుక్రవారం, అక్టోబర్ 2025

# మార్చురీలోనే తుని నిందితుడి శవం

**హైదరాబాద్ పెన్ పవర్:**
ఆంధ్రాలో సంచలనం రేపిన తుని మైనర్ బాలికపై అత్యాచారయత్నం కేసులో నిందితుడు నారాయణరావు ఆత్మహత్య ప్రజంట్ హాట్ టాపిక్‌గా మారింది. ఈ క్రమంలోనే ఆయన కుమారుడు సోషల్ మీడియాలో ఒకలా.. బయట మరోలా స్పందించడం సంచలనం రేపుతోంది. నారాయణరావు కుమారుడు సురేష్ గురువారం ఉదయం ఫేస్‌బుక్‌లో పెట్టిన పోస్ట్ నెట్టింట తెగ సర్క్యులేట్ అవుతోంది. 'నా దృష్టిలో ఎప్పుడో పోయాడు' అంటూ తండ్రి ఫోటోతో సంతాపం తెలుపుతున్నట్లుగా ఓ పోస్ట్ పెట్టారు. తప్పు చేసిన తండ్రి పోతే మీరు స్పందించిన విధానం గ్రేట్ అంటూ నెటిజన్లు కామెంట్స్ చేశారు. అయితే కొద్దిసేపటికే నారాయణరావు ఆత్మహత్య చేసుకున్న స్పాట్‌కు సురేష్ కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లారు. రాత్రి నిందితుడి ఆత్మహత్యపై కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోలీసుల అదుపులో ఉండగా ఆత్మహత్య ఎలా చేసుకుంటాడని ప్రశ్నిస్తున్నారు. పోలీసులు.. తమకు చెప్పిన సమయంపై అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రాత్రి చనిపోతే వెంటనే తమకు ఎందుకు సమాచారం ఇవ్వలేదని ప్రశ్నిస్తున్నారు. తన తండ్రి ఆత్మహత్య చేసుకోలేదని.. పోలీసులే ఏదో చేశారని అనుమానం వ్యక్తం చేశాడు నారాయణరావు కుమారుడు సురేష్. సీసీ ఫుటేజీ విజువల్స్ బయటపెట్టాలని డిమాండ్ చేశాడు. తునిలో బాలికపై నారాయణరావు అత్యాచారయత్నం బుధవారం మధ్యాహ్నం వెలుగులోకి వచ్చింది. ఆ వెంటనే అతడిపై స్థానికుల దాడి, పోలీసులు అదుపులోకి తీసుకోవడం, కేసు నమోదు చేసి కోర్ట్‌కు తీసుకెళ్తుండగా నారాయణరావు చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులు చెబుతున్నారు. రాత్రి న్యాయమూర్తి ఎదుట హాజరుపర్చేందుకు తీసుకెళ్తుండగా.. కోమటి చెరువు దగ్గర వాష్ రూమ్ అని చెప్పి వెళ్లిన నారాయణరావు.. చెరువులో దూకాడని అంటున్నారు. రాత్రంతా వెతికినా దొరకకపోవడంతో.. గజ ఈతగాళ్లతో వెతికించి నారాయణరావు మృతదేహాన్ని వెలికి తీశారు. ఇదే సమయంలో తుని కోమటి చెరువు దగ్గర కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది. నారాయణరావు మృతిపై అనుమానాలున్నాయని అంబులెన్స్‌ను అడ్డుకున్నారు కుటుంబసభ్యులు. కాగా నారాయణరావు మృతదేహానికి పోస్ట్‌మార్టం పూర్తయింది. అతనికి ఇద్దరు భార్యలు అని సమాచారం. డెడ్‌బాడీని తీసుకెళ్లడానికి ఇప్పటివరకు ఎవరూ రాకపోవడంతో.. మార్చురీలో ఉంచారు పోలీసులు

**ఆడపిల్లల జోలికి వస్తే,,**

**తాట తీయాల్సిందే**

ఆడబిడ్డల జోలికి వస్తే అదే చివరి రోజు అవుతుందని ఏపీ సీఎం చంద్రబాబు చాలా సార్లు బహిరంగ వేదికలపై హెచ్చరికలు జారీ చేశారు. పోలీసులు కూడా ఇలా మహిళలపై నేరాలకు పాల్పడేవారిని ఉపేక్షించడం లేదు. సోషల్ మీడియాలోనే కాదు..బయట కూడా మహిళలు, చిన్నారులపై ఘోరాలకు పాల్పడితే వారికి కఠిన శిక్షలు ఉంటాయనే అనే సంకేతాలు పంపుతున్నారు. తునిలో ఎనిమిదో తరగతి చదువుతున్న చిన్న బాలికపై ఓ వృద్ధుడు చేసిన దురాగతం విషయం బయటకు తెలిసిన తర్వాత ప్రజల్లో తీవ్ర ఆగ్రహం కనిపించింది. అయితే అతను పోలీసులు కోర్టుకు తీసుకెళ్తున్న సమయంలో చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఇది పోలీసులు చేసిన న్యాయం అని కొంత మంది అంటున్నారు. ఏది ఏమైనా ఆ వృద్ధుడు చేసిన తప్పు క్షమించరానిదని ఎక్కువ మంది అభిప్రాయం. ఈ ఘటనపై నారా లోకేష్ కూడా తీవ్రంగా స్పందించారు. చివరికి నారాయణరావు ఆత్మహత్య చేసుకోవడంతో చంద్రబాబు చెప్పిన మాట నిజమైనట్లయింది. ఏపీలో ఇలాంటి నేరాలకు పాల్పడిన వారు పశ్చాత్తాపంతోనే.. అవమానాలను భరించలేకనో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. గతంలో టీడీపీ అధికారంలో ఉన్నప్పుడే 2018లో దాచేపల్లిలో ఓ అత్యాచారం ఘటన సంచలనం సృష్టించింది. ఆ ఘటనలో నిందిదుతు పారిపోయాడు. తర్వాత అడవిలో ఉరి వేసుకుని చనిపోయాడు. తర్వాత 2 024లో అనకాపల్లి బాలికని హత్య చేసిన వ్యక్తి పురుగు మందు తాగి పొలాల్లో మరణించాడు. గత జూన్ లో కడపలో 3 ఏళ్ళ చిన్నారిని రేప్ చేసిన వాడు, మైలవరం డ్యాంలో పడి ఆత్మహత్య చేసుకున్నాడు. సంచలనం సృష్టించిన ఇలాంటి నేరాలోల నిందితులు ఆత్మహత్యలు చేసుకుని చనిపోవడం సంచలనంగా మారింది. పోలీసులు కఠిన శిక్షలు విధిస్తారన్న భయంతో ప్రాణాలు తీసుకున్నట్లుగా భావిస్తున్నారు. అయితే ఇలాంటి ఘోరమైన నేరాలు చేసిన వారు ఎలా చనిపోయినా ఎవరూ సానుభూతి వ్యక్తం చేయడం లేదు. వారికి అలా జరగాలనే అంటున్నారు. ఆడబిడ్డలపై , పిల్లలపై ఘోరాలకు పాల్పడేవారికి ఇలాంటి శిక్షే పడాలన్న అభిప్రాయం కూడా ప్రజల్లో వినిపిస్తోంది. చంద్రబాబు కూడా పోలీసులకు ఇదే అంశంపై దిశానిర్దేశం చేశారు. ఇలాంటి నేరాలు చేసే వాళ్లకు పార్టీలు ఉండవని.. కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాంటి నేరం చేసిన వారికి అదే ఆఖరి రోజు అవుతుందన్న సంకేతాలను బలంగా పంపుతున్నారు. నేరాలు చేయాలంటే నేరగాళ్లు కూడా భయపడేలా చేయాలని పోలీసులు ప్రయత్నిస్తున్నారు.

# మహాఘట్ బంధన్ సీఎం అభ్యర్థిగా తేజస్వీ

**హైదరాబాద్ పెన్ పవర్:**
బీహార్ రాజకీయాల్లో గత కొంత కాలంగా కొనసాగుతున్న ఉత్కంఠకు తెరపడింది. ఓవైపు ఎన్నికల ప్రచారం, మరోవైపు సీట్ల పంపకాలపై వారాల తరబడి విస్తృత చర్చలు జరుగుతున్న నేపథ్యంలో ప్రతిపక్ష మహాఘట్‌బంధన్ గురువారం అధికారికంగా తన ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించింది. సీఎం అభ్యర్థిగా రాష్ట్రీయ జనతా పార్టీ (ఆర్‌జెడి) నాయకుడు తేజస్వి యాదవ్, ఉప ముఖ్యమంత్రి అభ్యర్థిగా వికాస్‌షీల్ ఇన్సాన్ పార్టీకి చెందిన ముఖేష్ సహానీని పేర్లను మహాకూటమి ప్రకటించింది. పాట్నాలో జరిగిన సంయుక్త విలేకరుల సమావేశంలో ఈ ప్రకటన వెలువడింది.ఈ సమావేశం సందర్భంగా అందరం కలిసి ఐక్య ముఖాన్ని ప్రదర్శిస్తూ, ఎన్నికలలో సమిష్టిగా పోరాడాలనే తమ ప్రణాళికను మహాఘట్‌బంధన్ నాయకులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రధాన నాయకులు మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల పోటీని 'ప్రజాస్వామ్యం, నిరంకుశ శక్తుల మధ్య యుద్ధం'గా అభివర్ణించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ తరఫున రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్, సీనియర్ నాయకుడు పవన్ ఖేరా పాల్గొన్నారు. ఎన్నికల ఫలితం మహా కూటమికి అనుకూలంగా ఉంటే, రాష్ట్రంలో కొత్త సామాజిక వాస్తవికతకు నాంది పలుకుతుందని వారు పేర్కొన్నారు.
మహాకూటమికి తేజస్వి యాదవ్ ధన్యవాదాలు
ఇదిలా ఉండగా తనను సీఎం అభ్యర్థిగా ప్రకటించడంపై మహా కూటమి అగ్రనేతలకు ఆర్జేడీ నాయకుడు తేజస్వి యాదవ్ ధన్యవాదాలు తెలిపారు. మహా కూటమి ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించినందుకు సోనియాగాంధీకి ,రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే కి ధన్యవాదాలు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బీహార్ ని పునర్నిర్మిస్తామని ఆయన అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్డీఏ పాలనలో అవినీతి పేరుకుపోయిందని.. డబల్ ఇంజన్ సర్కార్లో రాష్ట్రంలో అవినీతి ప్రభుత్వం, కేంద్రంలో అసమర్థ ప్రభుత్వం నడుస్తోందన్నారు. ఎన్ డీఏ ప్రభుత్వం ఇంతవరకు ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరో ఎందుకు ప్రకటించలేదు.. ఎందుకు నితీష్ కుమార్ పేరుని ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించలేదని ప్రశ్నించారు.20 సంవత్సరాల నుంచి రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఉంది. అమిత్ షా విధానసభ సభ్యులు ముఖ్యమంత్రి అభ్యర్థిని ఎంచుకుంటారని అన్నారు..గత ఎన్నికల ముందు ముఖ్యమంత్రి అభ్యర్థిగా నితీష్ ను ప్రకటించారు. ఇప్పుడు ఎందుకు ప్రకటించడం లేదని ఆయన అన్నారు. నితీష్ కుమార్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయింది కాబట్టే ఆయనను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించడం లేదని జోశ్యం చెప్పారు.
అశోక్ గెహ్లాట్: బీహార్ ఎన్నికల కాంగ్రెస్ పరిశీలకుడు
తేజస్వి యాదవ్ పేరును ప్రకటించడంపై బీహార్ ఎన్నికల కాంగ్రెస్ పరిశీలకుడు అశోక్ గేహ్లాట్ మాట్లాడుతూ బీహార్ ఎన్నికల్లో ముఖ్యమంత్రి అభ్యర్థిగా తేజస్వి యాదవ్‌కు మద్దతు ఇవ్వాలని నిర్ణయించుకున్నామని.. మీరి ఎన్డీఏ కూటమికి ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరని ఆయన ప్రశ్నించారు. మహారాష్ట్రలో ఏక్ నాథ్ షిండే ముఖ్యమంత్రి అని చెప్పి ఎన్నికలకు వెళ్లారు.. కానీ తరువాత ముఖ్యమంత్రిని మార్చారని ఆయన అన్నారు.

## ఇద్దరు విద్యుత్ తీగల దొంగలు అరెస్టు

**హైదరాబాద్ పెన్ పవర్:**మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో విద్యుత్ తీగలను దొంగలిస్తున్న ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేసారు. నిర్మాణంలో ఉన్న భవనాలను లక్ష్యంగా చేసుకుని నిందితులు దొంగతనాలకు పాల్పడుతున్నారు. నిందితుల నుంచి మారుతి స్విఫ్ట్ కారు బజాజ్ పల్సర్ బైకు నాలుగు లక్షల విలువైన విద్యుత్ వైర్లు 81 బేండల్ స్వాధీనం చేసుకున్నారు.
మియాపూర్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మియాపూర్ ఏసిపి శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ బిహార్ కు చెందిన దీలిప్ కుమార్ హఫీజ్ పేట లో నివాసం ఉంటున్న నిశాల్ కర్లక్కర్ స్నేహితులు. జల్సాలకు అలవాటు పడిన నిందితులు నిర్మాణంలో ఉన్న భవనాల్లో నిల్వ చేసిన విద్యుత్ వైర్లు బేండల్ లను దొంగలిస్తారు.పగలు రేక్కి నిర్వహించి రాత్రి పుట కారులో వేళ్ళి విద్యుత్ వైర్లు దొంగిలిస్తారు. నిదితులపై గతంలో ఎనిమిది కేసులు మియాపూర్ లో మూడు కేసులు మొత్తం 11 కేసులు ఉన్నాయని అన్నారు.

## ఎపిఎస్పిడిసిఎల్ డిస్ట్రిక్ట్ స్టోర్స్ ఎఇ, డిప్యూటీ ఇఇల సస్పెన్షన్

**హైదరాబాద్ పెన్ పవర్:**ఎపిఎస్పిడిసిఎల్ పరిధిలోని గూడూరు డిస్ట్రిక్ట్ స్టోర్స్ లో అసిస్టెంట్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న బి. మల్లికార్జున, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న పి. శంకరయ్యలను సస్పెండ్ చేస్తూ ఎపిఎస్పిడిసిఎల్ చైర్మన్ %డ% మేనేజింగ్ డైరెక్టర్ శివ శంకర్ లోతేటి ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆ సంస్థ డైరెక్టర్ (టెక్నికల్ %డ% హెచ్ఆర్ డి) కె. గురవయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గూడూరు డిస్ట్రిక్ట్ స్టోర్స్ లో విద్యుత్ పరికరాలకు సంబంధించి అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో వారిని విధుల నుంచి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారని, అదేవిధంగా ఈ అంశంపై వివరణ కోరుతూ నెల్లూరు సర్కిల్ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్/టెక్నికల్ గా విధులు నిర్వహిస్తున్న ఎస్. బాలచంద్రకు షోకాజ్ నోటీసును జారీ చేసినట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## భారీ వర్షాలపై మంత్రి డోలా సమీక్ష

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రకాశం జిల్లాలో భారీ వర్షాలపై సమీక్షించిన మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి.కలెక్టరేట్ నుంచి మండల స్థాయి స్పెషల్ ఆఫీసర్లతో వీడియో కాన్ఫరెన్స్. స్థానిక పరిస్థితులు,సన్నద్ధతపై ఆరా. మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లకుండా చూడాలని స్పష్టీకరణ. అవాంఛనీయ పరిస్థితులు తలెత్తకుండా అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసిన మంత్రి. లపరిస్థితిని నిశితంగా గమనిస్తున్నట్లు తెలిపిన కలెక్టర్ పి.రాజాబాబు. వర్ష ప్రభావిత మండలాల్లో పాఠశాలలకు సెలవు ఇచ్చినట్లు వెల్లడి.వాగులు పొంగుతున్నచోట్ల పోలీసు, రెవెన్యూ అధికారులతో గస్తీ పెట్టమని కలెక్టర్ అన్నారు.

## పార్టీ నేతలతో కేసీఆర్ భేటీ

**హైదరాబాద్ పెన్ పవర్:**భారత రాష్ట్ర సమితి అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఎర్రవల్లిలో పార్టీలోని పలువురు నేతలతో సమావేశమయ్యారు. మాజీ మంత్రులు హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి, ఎర్రబెల్లి దయాకరావు, సునీతా లక్ష్మారెడ్డి, సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, వేముల ప్రశాంత్‌రెడ్డితో పాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కీలక నేతలు హాజరయ్యారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై కేసీఆర్ వారితో చర్చించారు. ప్రస్తుతం నియోజకవర్గంలో నెలకొన్న పరిణామాలు, చేరికలు, ప్రచార శైలి తదితర అంశాలు చర్చకు వచ్చినట్లు సమాచారం.

# గోరక్షక్ దళ సభ్యుడిపై రౌడీషీటర్ ఫైరింగ్ ..

**నిందితుడిని అరెస్ట్ చేయాలని డిమాండ్**

**హైదరాబాద్ పెన్ పవర్:**జూబ్లీహిల్స్ ఎన్నికల వేళ మేడ్చల్ జిల్లాలో జరిగిన కాల్పులు రాజకీయ రగడకు దారి తీశాయి. గోరక్షక్ దళ సభ్యుడిపై రౌడీషీటర్ ఫైరింగ్ పొలిటికల్ పాలిటిక్స్‌కు తెరలేపాయి. పదేపదే ఇలాంటి ఘటనలు జరుగుతున్నా ప్రభుత్వం నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది.. అసలు ప్రభుత్వం అండతోనే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని బీజేపీ నేతలు ఫైర్ అయ్యారు.మేడ్చల్ జిల్లాలో కాల్పుల కలకలం రేపాయి. పోచారం ఐటీ కారిడార్ పరిధిలో గో రక్షక్ దళ సభ్యుడు సోనుసింగ్‌పై కాల్పులు జరిపి పరారయ్యాడు ఇబ్రహీం అనే వ్యక్తి. ఈ కాల్పుల్లో సోనూసింగ్ భుజానికి తీవ్ర గాయాలయ్యాయి. గాయాలతో టీ పాయింట్ పక్కన పడిపోయిన సోనూ సింగ్‌ను స్థానికుల సమాచారంలో పోలీసు హుటాహుటిన శ్రీకర హాస్పిటల్‌కు తరలించారు పోలీసులు. అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం సికింద్రాబాద్‌లోని యశోద ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సోనుసింగ్‌పై కాల్పులకు పాల్పడిన ఇబ్రహీంకు కబేలా ఉన్నట్లు తెలుస్తోంది. గోరక్ష దళ్‌లో యాక్టివ్‌గా ఉన్న సోనుసింగ్.. తన వ్యాపారానికి అడ్డు వస్తున్నాడని కక్షపెంచుకున్నాడు ఇబ్రహీం. టీ తాగేందుకు వస్తున్న సోనుసింగ్‌పై రెక్కీ నిర్వహించి మరీ కాల్పులకు పాల్పడ్డాడు. అనంతరం పారిపోయాడు. రౌడీ షీటర్ ఇబ్రహీం కోసం పోలీసులు గాలిస్తున్నారు.యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సోనుసింగ్‌ను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, టీబీజేపీ చీఫ్ రామచందర్‌రావు, ఎంపీ ఈటల, పలువురు బీజేపీ నేతలు పరామర్శించారు. కాల్పుల ఘటనపై సీరియస్ స్పందించారు. ఈఘటనపై పోలీసులు, ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోకపోతే ముందుముందు పరిస్థితి తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి.ఈఘటనతో తెలంగాణలో శాంతిభద్రతలు క్షీణించాయని స్పష్టంగా అర్థం అవుతుందన్నారు టీబీజేపీ చీఫ్ రాంచందర్‌రావు. ప్రభుత్వం అండతోనే %వీ×వీ% రెచ్చిపోతోందని.. ఇప్పటికైనా గో రక్షక్‌లకు భద్రత కల్పించాలి డిమాండ్ చేశారు రాంచందర్‌రావు. మరోవైపు సోనుసింగ్‌పై కాల్పుల ఘటనతో యశోద ఆస్పత్రి దగ్గర హిందూ సంఘాలు ఆందోళన దిగాయి. గో రక్షక్ సోనుసింగ్‌పై కాల్పులు జరిపిన నిందితుడిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశాయి.

## రాజస్థాన్ లో బంగారు గని

**హైదరాబాద్ పెన్ పవర్:**భారత్‌లోని బంగారు గనులు అనే ప్రస్తావన వస్తే ప్రతి ఒక్కరికి గుర్తొచ్చే మొదటి పేరు కర్ణాటకలోని కోలార్ గోల్డ్ ఫీల్డ్స్. కానీ ఇప్పుడు ఈ పేరు వెనక్కి దొబ్బి మరో రాష్ట్రం పేరు తెరపైకి వస్తోంది. అవును, మన దేశంలోని ఒక రాష్ట్రంలో భారీగా బంగారు గనులు, నిల్వలు బయటపడుతున్నాయి. ఆ రాష్ట్రంలో ఇప్పటికే రెండు గనులు ఉండగా తాజాగా మరో బంగారు గని బయటపడింది. అదే రాజస్థాన్‌లోని బాన్స్‌వాడ జిల్లాలో ఇటీవల బయటపడిన 3వ బంగారు గని. బాన్స్‌వాడ జిల్లాలోని ఘటోల్ %-% కంకారియా గ్రామంలో 3వ బంగారు గని గుర్తించారు భూగర్భ శాస్త్రవేత్తలు.బాన్స్‌వాడ జిల్లాలోని ఘటోల్ %-% కంకారియా గ్రామంలో బయటపడిన ఈ గనిలో 3 చ.కి.మీ విస్తీర్ణంలో బంగారు ఖనిజ నిల్వలు ఉన్నాయని భూగర్భ శాస్త్రవేత్తలు గుర్తించారు. మైనింగ్ లైసెన్స్ జారీ అయిన వెంటనే ఖనిజం వెలికితీత ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేపటనున్నారు. భూవిజ్ఞాన శాస్త్రవేత్తల ప్రాథమిక అంచనాల ప్రకారం, 940.26 హెక్టార్ల విస్తీర్ణంలో ఉన్న మొత్తం ప్రాంతంలో 113.52 మిలియన్ టన్నులు బంగారు ఖనిజం ఉంటుందని అంచనా వేస్తున్నారు.ఈ ఖనిజంను ప్రాసెస్ చేస్తే మొత్తం 222.39 టన్నుల బంగారు లోహం లభించవచ్చుని.. కంకారియా–గారా ప్రాంతంలో 205 హెక్టార్లలో 1.24 మిలియన్ టన్నుల బంగారు ఖనిజం ఉండే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు.ఈ గనిలో బంగారంతో పాటు, అనేక ఇతర సహ–ఖనిజాలు కూడా వెలికితీసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. తాజాగా కనుగొనబడిన ఈ గనితో దేశంలో బంగారం ఉత్పత్తిలో రాజస్థాన్ వాటా మరో 25 శాతంకు పెరగనుందని నిపుణులు చెబుతున్నారు.

# లక్ష్యం రూ.లక్ష కోట్ల పెట్టుబడులు...

**హైదరాబాద్ పెన్ పవర్:**లైఫ్ సైన్సెస్ లో 2030 నాటికి కొత్తగా రూ.లక్ష కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకొచ్చి... 5 లక్షల మందికి ఉపాధి కల్పించాలనే సంకల్పంతో "రోడ్ మ్యాప్"ను సిద్ధం చేస్తున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చెప్పారు. ఆస్ట్రేలియా లైఫ్ సైన్సెస్ అత్యున్నత నిర్ణాయక సంస్థ 'ఆస్‌బయోటెక్', విక్టోరియా రాష్ట్ర ప్రభుత్వం సంయుక్త నిర్వహణలో మెల్ బోర్న్ లో నిర్వహిస్తున్న 'ఆస్‌బయోటెక్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ 2025'లో ఆయన గురువారం కీలకోపన్యాసం చేశారు. రెండేళ్లలో తెలంగాణ లైఫ్ సైన్సెస్ రంగం సాధించిన పురోగతి, భవిష్యత్తు ప్రణాళికలు, అవకాశాలు, ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అనుకూలతలను ఈ సందర్భంగా ఆయన వివరించారు. తెలంగాణను "గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్ "గా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున తీసుకుంటున్న చర్యలను వెల్లడించారు.




**250 బిలియన్ డాలర్లకు చేర్చేలా....**

భౌగోళికంగా 11వ స్థానం, జనాభాలో 12వ స్థానంలో ఉన్నప్పటికీ, దేశ స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ)లో తెలంగాణ వాటా 5 శాతం కంటే ఎక్కువగా ఉందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. 2024–2025లో తెలంగాణ జీఎస్ డీపీ వృద్ధి రేటు 8.2 శాతం కాగా, జాతీయ సగటు కేవలం 7.6 శాతం మాత్రమే ఉందన్నారు. గత 20 నెలల కాలంలో కొత్తగా రూ.3.2 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి రాగా, ఇందులో లైఫ్ సైన్సెస్ రంగం వాటా రూ.63వేల కోట్లు అని చెప్పారు. లైఫ్ సైన్సెస్ ఎగుమతులు గతేడాది ఏప్రిల్%–%డిసెంబర్ మధ్య కాలంలోనే రూ.26వేల కోట్ల మార్కును దాటాయన్నారు. తెలంగాణ లైఫ్ సైన్సెస్ రంగం ఆర్థిక వ్యవస్థ విలువను ప్రస్తుతం ఉన్న 80 బిలియన్ డాలర్ల నుంచి 2030 నాటికి 250 బిలియన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇందుకోసం త్వరలోనే "కాంప్రహెన్సివ్ లైఫ్ సైన్సెస్ పాలసీ" ని అందుబాటులోకి తెస్తామన్నారు.

**భారత్ నుంచి హైదరాబాద్ మాత్రమే....**

ప్రముఖ కన్సల్టింగ్ సంస్థ సీబీఆర్‌ఈ రూపొందించిన 'గ్లోబల్ లైఫ్ సైన్సెస్ అట్లాస్ 2025'లో ప్రపంచంలోని అత్యుత్తమ లైఫ్ సైన్సెస్ క్లస్టర్లలో హైదరాబాద్ కు చోటు దక్కిందన్నారు. బోస్టన్, శాన్ ఫ్రాన్సిస్కో, కేంబ్రిడ్జ్, బీజింగ్, టోక్యో సరసన మన నగరం నిలిచిందన్నారు. ఈ జాబితాలో భారత్ నుంచి చోటు దక్కించుకున్న ఏకైక నగరం హైదరాబాద్ మాత్రమే అని అన్నారు. లైఫ్ సైన్సెస్ ఆఫీస్ లీజింగ్ 2022లో 0.6 మిలియన్ చదరపు అడుగులు ఉండగా...2024లో ఏకంగా నాలుగు రెట్లు పెరిగి 2.4 మిలియన్ చదరపు అడుగులకు చేరిందన్నారు. లైఫ్ సైన్సెస్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్, సెంటర్ ఫర్ ది ఫోర్త్ ఇండస్ట్రియల్ రివల్యూషన్, ఇతర అంతర్జాతీయ దిగ్గజ సంస్థల భాగస్వామ్యంతో రాబోయే "బయో–డిజిటల్" యుగానికి కావాల్సిన అత్యుత్తమ నైపుణ్యమున్న మానవ వనరులను తయారు చేసే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం తీసుకుందన్నారు.

**మా నినాదం "ఇన్వెంట్ ఇన్ తెలంగాణ"...**

మా నినాదం మేడిన్ ఇండియా కాదు... ఇన్వెంట్ ఇన్ తెలంగాణ అని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. లైఫ్ సైన్సెస్ పరిశ్రమల ఏర్పాటుకు అనువైన "ఎకో సిస్టం" తెలంగాణ బ్రాండ్ ను విశ్వవ్యాప్తం చేస్తుందన్నారు. జీనోమ్ వ్యాలీ, మెడికల్ డివైసెస్ పార్క్, బీ హబ్, భారత్ ఫ్యూచర్ సిటీ, పారిశ్రామికాభివృద్ధిని ప్రోత్సహించే ప్రగతిశీల, ప్రోత్సాహకర విధానాలు, ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు, ప్లగ్–అండ్–ప్లే పారిశ్రామిక పార్కులు, అనుమతుల కోసం సింగిల్ విండో సిస్టమ్ , దేశంలోనే సాటి లేని స్టెమ్ టాలెంట్, స్థిరమైన ప్రభుత్వం, సమర్థవంతమైన నాయకత్వం, ఎక్కడైనా సులభంగా చేరుకునేలా రవాణా సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయన్నారు.

**ఈ రంగాల్లో పెట్టుబడులు పెట్టండి....**

సెల్ అండ్ జీన్ థెరపీ, బయోలాజిక్స్ అండ్ బయోసిమిలర్స్, ఎంఆర్ఎన్ఏ వ్యాక్సిన్లు, కాంట్రాక్ట్ రీసెర్చ్, డెవలప్మెంట్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్, డయాగ్నస్టిక్స్, మెడ్‌టెక్, ఏఐ ఆధారిత డిజిటల్ హెల్త్ , హెల్త్‌టెక్, ఏపీఐ బల్క్ డ్రగ్ ఉత్పత్తి, ఫార్మా ప్యాకేజింగ్, గ్లాస్ ట్యూబింగ్, ట్రాన్స్‌లేషనల్ బయోటెక్ రీసెర్చ్, ఏఐ ఆధారిత డ్రగ్ డిస్కవరీ, జీనోమిక్స్ , గ్రీన్ బయో మాన్యుఫ్యాక్చరింగ్,అగ్రి బయోటెక్, యానిమల్ హెల్త్ తదితర రంగాల్లో తెలంగాణ లో అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. వీటిల్లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని ఆస్ట్రేలియా కంపెనీలను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సదస్సు "విక్టోరియా%–%తెలంగాణ ఇన్నోవేషన్ కారిడార్" కు నాంది పలకాలని ఆకాంక్షించారు. రాబోయే ఫిబ్రవరిలో హైదరాబాద్ లో నిర్వహించనున్న బయో ఏషియా సదస్సుకు హాజరు కావాలని దిగ్గజ లైఫ్ సైన్సెస్ పరిశ్రమలను ఆహ్వానించారు. కార్యక్రమంలో విక్టోరియా రాష్ట్ర మంత్రులు రోస్ స్పెన్స్, డానీ పియర్సన్ ఎంపీ, ఆస్ బయోటెక్ ఛైర్మన్ డా. జేమ్స్ క్యాంప్‌బెల్, తెలంగాణ ఇన్వెస్ట్మెంట్ సెల్ డైరెక్టర్ మధుసూదన్, తెలంగాణ లైఫ్ సైన్సెస్ ఫౌండేషన్ సీఈవో శక్తి నాగప్పన్ తదితరులు పాల్గొన్నారు.

# మలుపులు తిరుగుతున్న నకిలీ కేసులు

**హైదరాబాద్ పెన్ పవర్:**

పల్నాడు జిల్లా చిలకలూరిపేటకు చెందిన బత్తుల శ్రీనివాసరావును పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు. గత కొన్ని రోజులుగా శ్రీనివాసరావుపై పోలీసులు దృష్టి పెట్టారు. పక్కా ఆధారాలు సేకరించిన వెంటనే అరెస్ట్ చేశారు. శ్రీనివాసరావు తెలంగాణ రాష్ట్రంలోని సూర్యాపేట జిల్లాలోని మట్టపల్లికి చెందిన వ్యక్తి.. గత కొన్ని రోజులుగా చిలకలూరిపేటలో నివసిస్తూ ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ మోసం చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఏకంగా డిఎస్పీనని చెప్పుకుంటూ అమాయకులైన మహిళల వద్ద నుండి ఉద్యోగాల పేరుతో డబ్బులు గుంజుతున్నాడు.చిలకలూరిపేటలోని సుగాలీ కాలనీకి చెందిన భూలక్ష్మికి%శొ% శ్రీనివాసరావు పరిచయం అయ్యాడు. తాను డిఎస్పీగా పనిచేస్తున్నానని చెప్పుకున్నాడు. డబ్బులిస్తే పోలీస్ ఉద్యోగం ఇప్పిస్తానంటూ నమ్మబలికాడు. దీంతో భూలక్ష్మి అతని మాటలు నమ్మింది. ఐదు లక్షల రూపాయలకు ఇద్దరి మధ్య అగ్రిమెట్ కుదిరింది. మొదటగా ముప్పై వేల రూపాయల ఇవ్వాలని శ్రీనివాసరావు అడిగాడు. భూలక్ష్మి డబ్బులు ఇచ్చింది. ఆ తర్వాత ఆమెను తీసుకొని గుంటూరు కలెక్టరేట్ కు వచ్చాడు. కలెక్టరేట్ బయట భూలక్ష్మిని ఉంచి తాను లోపలకి వెళ్లాడు. బయటకు వస్తూనే పోలీస్ డ్రెస్, లాఠీ, టోపి తీసుకొచ్చి భూలక్ష్మికి ఇచ్చాడు. నీ కొడుక్కి పోలీస్ ఉద్యోగం వచ్చినట్టే అని చెప్పాడు. అతని మాటలు నమ్మిన భూ లక్ష్మి డ్రెస్, లాఠీ, టోపి తీసుకొని ఇంటికి వెళ్లింది. తన కొడుక్కి ఉద్యోగం వచ్చినట్లు చెప్పుకుంది. వెంటనే అనుమానం వచ్చిన చుట్టుపక్కల వాళ్లు పోలీస్ ఉద్యోగం అలా ఇవ్వరని చెప్పారు. దీంతో ఆమె మోస పోయినట్లు తెలుసుకొని పోలీసులను ఆశ్రయించింది. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు శ్రీనివాసరావుపై నిఘా పెట్టారు. శ్రీనివాసరావును పట్టకున్న పోలీసలు అతని వద్ద నుండి పోలీస్ డ్రెస్, లోపి, లాఠీ, బ్యాడ్జిని స్వాధీనం చేసుకున్నారు. అయితే శ్రీనివాసరావుపై రాజమండ్రి, మార్కాపురం, మేడికొండూరు, త్రిపురాంతకం, నర్సరావుపేట స్టేషన్లలోనూ కేసులున్నట్లు పోలీసుల విచారణలో తేలింది.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక.. కేసీఆర్ అధ్యక్షతన సన్నాహక సమావేశం

హైదరాబాద్ పెన్ పవర్: : జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నిక నేపథ్యంలో, బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ గెలుపు లక్ష్యంగా.. పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన సన్నాహక సమావేశం మొదలైంది. ఈ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహా పార్టీ సీనియర్ నేతలు, జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ల, క్లస్టర్ల ఇంచార్జులు మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ చైర్మన్లు, పార్టీ సీనియర్ నేతలు, ముఖ్య నేతలు, స్థానిక కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, తదితర పార్టీ కీలక నేతలు హాజరయ్యారు.

## మలేసియాలో ట్రంప్ - మోదీ భేటీ లేనట్లే..

హైదరాబాద్ పెన్ పవర్:మలేసియా లో ఈ నెల ఆసియాన్ సదస్సు జరగనున్న విషయం తెలిసిందే. కౌలాలంపూర్‌లో అక్టోబరు 26 నుంచి 28 వరకు జరగనున్న ఈ సదస్సుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరుకావడం లేదు. ఈ విషయాన్ని ప్రధాని స్వయంగా ప్రకటించారు. ఈ సమ్మిట్‌లో వర్చువల్ గా పాల్గొననున్నట్లు తెలిపారు. ఆసియాన్-భారత్ సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింతగా బలోపేతం చేయడానికి ఎదురుచూస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ఈ సదస్సు నేపథ్యంలో మలేషియాతోపాటూ కంబోడియాలో కూడా ప్రధాని పర్యటించాలని తొలుత భావించారు. అయితే, తాజాగా ఆయన ఈ సదస్సుకు వెళ్లకపోవడంతో.. కంబోడియా పర్యటన కూడా వాయిదా పడింది. ఈ సమ్మిట్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సహా అనేక దేశాల నాయకులు హాజరుకానున్నారు. ప్రధాని మోదీ గైర్హాజరు నేపథ్యంలో ట్రంప్ %-% మోదీ భేటీ ఈసారి కూడా లేనట్లే. ఈ ఆసియాన్‌లో మలేసియా, ఫిలిప్పీన్స్, సింగపూర్, థాయ్‌లాండ్, వియత్నాం, మయన్మార్ వంటి 10 దేశాలు సభ్యదేశాలుగా ఉన్నాయి. ఈ సమ్మిట్‌లో ప్రధాని మోదీకి బదులు విదేశాంగ మంత్రి జైశంకర్ ప్రాతినిధ్యం వహించనున్నట్లు తెలుస్తోంది.

## ‘రష్యా చమురు’ను టార్గెట్ చేసిన ట్రంప్

హైదరాబాద్ పెన్ పవర్:
బీరష్యా-ఉక్రెయిన్ మధ్య సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న యుద్ధం ముగించే విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఈ మేరకు కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా ‘రష్యా చమురు’ను ట్రంప్ టార్గెట్ చేశారు. మాస్కో నుంచి చమురు కొనుగోలు చేస్తోందన్న కారణంతో భారత్‌పై ఇప్పటికే అధిక టారిఫ్‌లు విధించిన విషయం తెలిసిందే. ఇక ఉక్రెయిన్‌తో శాంతి చర్చల విషయంలో పుతిన్ వ్యవహారశైలిపై ఆగ్రహంతో ఉన్న ట్రంప్.. రష్యాపై కఠిన చర్యలకు ఉపక్రమించారు. ఇందులో భాగంగానే రష్యాకు చెందిన రెండు అతిపెద్ద చమురు సంస్థలపై ఆంక్షలు విధించారు. ఈ విషయాన్ని యూఎస్ ట్రెజరీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫారిన్ అసెట్స్ కంట్రోల్ ఆఫీస్ బుధవారం ప్రకటించింది. రష్యాకు చెందిన రోస్‌నెఫ్ట్ లుకాయిల్ అనే రెండు ప్రధాన చమురు కంపెనీలపై ఆంక్షలు విధించినట్లు తెలిపింది. ఉక్రెయిన్‌తో యుద్ధం ముగించడమే కాకుండా శాంతి ప్రక్రియపై రష్యాకు నిబద్ధత లేకపోవడం వల్లే మాస్కో యుద్ధ యంత్రాంగానికి నిధులు సమకూరుస్తున్న ఈ రెండు ఆయిల్ కంపెనీలపై ఆంక్షలు విధించినట్లు తెలిపింది. ‘మేము ఆశించినట్లుగా ఉక్రెయిన్‌తో శాంతి చర్చల విషయంలో పుతిన్ నిజాయితీగా ముందుకు రావడంలేదు. అందుకు అధ్యక్షుడు తీవ్ర నిరాశకు గురయ్యారు’ అని పేర్కొంది. అవసరమైతే మరిన్ని కఠిన చర్యలు తీసుకోవడానికి కూడా వెనుకాడబోమని హెచ్చరించింది. పుతిన్‌తో ట్రంప్ భేటీ వాయిదా పడిన నేపథ్యంలో అమెరికా నుంచి ఈ ప్రకటన రావడం అంతర్జాతీయంగా తీవ్ర చర్చనీయాంశమైంది.

# పలు రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల కిడ్నీలు శుభ్రం, ఆరోగ్యం

హైదరాబాద్ పెన్ పవర్:
భీమన శరీరంలో ఎప్పటికప్పుడు ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను కిడ్నీలు మూత్రం ద్వారా బయటకు పంపిస్తాయి. దీంతో శరీరంలో వ్యర్థాలు పేరుకుపోకుండా ఉంటాయి. ఆరోగ్యంగా ఉంటాము. అయితే మనం పాటించే ఆహారపు అలవాట్లు, జీవనశైలి, దీర్ఘకాలిక వ్యాధులు, వాడే మందులు వంటి కారణాల వల్ల మన కిడ్నీల పనితీరు మందగిస్తుంది. దీంతో వ్యర్థాలను కిడ్నీలు సరిగ్గా బయటకు పంపలేకపోతాయి. దీని వల్ల దీర్ఘకాలంలో శరీరంలో వ్యర్థాలు పేరుకుపోతాయి. ఇవి అనేక వ్యాధులను కలగజేస్తాయి. అందువల్ల కిడ్నీలను మనం ఆరోగ్యంగా ఉంచుకోవాలి. కిడ్నీలు ఎప్పటికప్పుడు వ్యర్థాలను బయటకు పంపిస్తూ శుభ్రంగా ఉండాలి. అప్పుడే మనం ఆరోగ్యంగా ఉంటాం. అయితే పలు రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల కిడ్నీలను శుభ్రంగా, ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. దీని వల్ల ఇతర వ్యాధులు రాకుండా కూడా అడ్డుకోవచ్చు.

**బీట్ రూట్, నిమ్మరసం..**

మనం బీట్‌రూట్‌ను అప్పుడప్పుడు తింటుంటాం. కానీ బీట్‌రూట్‌ను రోజువారి ఆహారంలో కచ్చితంగా భాగం చేసుకోవాలి. బీట్ రూట్‌లో పొటాషియం, నైట్రేట్లు, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి కిడ్నీలను శుభ్రం చేసి ఆరోగ్యంగా ఉంచుతాయి. రోజూ ఒక కప్పు బీట్ రూట్ ముక్కలను తింటుండాలి. లేదా ఒక కప్పు బీట్ రూట్ జ్యూస్‌ను అయినా తాగవచ్చు. దీని వల్ల కిడ్నీల ఆరోగ్యం మెరుగు పడుతుంది. కిడ్నీ వ్యాధులు రాకుండా ఉంటాయి. అలాగే కిడ్నీల ఆరోగ్యానికి నిమ్మరసం కూడా ఎంతగానో పనిచేస్తుంది. నిమ్మరసంలో విటమిన్ సి ఉంటుంది. ఇది కిడ్నీలను శుభ్రం చేస్తుంది. కిడ్నీ స్టోన్లు ఏర్పడకుండా రక్షిస్తుంది. కిడ్నీల పనితీరు మెరుగు పడేలా చేస్తుంది. అదేవిధంగా అల్లం రసం కూడా ఎంతగానో మేలు చేస్తుంది. రోజూ ఉదయం పరగడుపునే అల్లం రసాన్ని ఒక టీస్పూన్ మోతాదులో తాగుతుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. దీని వల్ల కిడ్నీలు క్లీన్ అవడమే కాదు, జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. దగ్గు, జలుబు వంటి శ్వాసకోశ సమస్యలు తగ్గుతాయి. బరువు తగ్గేందుకు కూడా అల్లం రసం పనిచేస్తుంది.

**కొబ్బరినీళ్లు, యాపిల్ సైడర్ వెనిగర్..**

కొబ్బరినీళ్లను రోజూ తాగడం వల్ల శరీరానికి ఎంతో మేలు జరుగుతుంది. దీని వల్ల శిరోజాలు, చర్మం సురక్షితంగా, ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే కిడ్నీ సమస్యలు రాకుండా అడ్డుకోవచ్చు. కిడ్నీలు శుభ్రంగా మారుతాయి. కొబ్బరినీళ్లలో ఉండే ఎలక్ట్రోలైట్స్ కిడ్నీలను సురక్షితంగా ఉంచుతాయి. అయితే వీటిని రోజుకు 1 గ్లాస్ కు మించి తాగకూడదు. అలాగే కిడ్నీల ఆరోగ్యానికి యాపిల్ సైడర్ వెనిగర్ కూడా పనిచేస్తుంది. రోజూ ఉదయం పరగడుపునే ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో ఒక టీస్పూన్ యాపిల్ సైడర్ వెనిగర్ కలిపి తాగుతుంటే కిడ్నీలు క్లీన్ అయి ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే బరువు తగ్గేందుకు కూడా ఇది ఎంతగానో పనిచేస్తుంది. షుగర్, కొలెస్ట్రాల్ స్థాయిలను సైతం అదుపులో ఉంచుతుంది. ఇక కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచేందుకు గాను పలు పండ్లు కూడా సహాయం చేస్తాయి. స్ట్రాబెర్రీలు, చెర్రీలు, యాపిల్స్, క్రాన్ బెర్రీలు, ద్రాక్ష, పైనాపిల్ వంటి పండ్లను తింటుంటే మేలు జరుగుతుంది.

**ఈ ఆహారాలు కూడా అవసరమే..**

అరటి పండ్లు, నారింజ పండ్లలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది శరీరంలోని సోడియం స్థాయిలను తగ్గిస్తుంది. దీని వల్ల కిడ్నీలు శుభ్రంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే కాలిఫ్లవర్, క్యాబేజీ, ఎరుపు రంగు క్యాప్సికం, ముల్లంగి వంటి కూరగాయలను తింటున్నా కూడా కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. కోడిగుడ్డు తెల్ల సొన, స్కిన్ లెస్ చికెన్, చేపలు, ఆలివ్ ఆయిల్, వెల్లుల్లి, ఉల్లిపాయలు వంటి ఆహారాలను కూడా తీసుకోవచ్చు. అయితే కిడ్నీలు ఎల్లప్పుడూ శుభ్రంగా, ఆరోగ్యంగా ఉండేందుకు గాను ఆహారంలో ఉప్పు తీసుకోవడం తగ్గించాలి. సోడియం తక్కువగా ఉండే ఆహారాలను తినాలి. మద్యం సేవించడం, పొగ తాగడం మానేయాలి. ఆకుకూరలు, కూరగాయలను, పండ్లను తినేందుకు అధిక ప్రాధాన్యతను ఇవ్వాలి. అలాగే రోజూ నీళ్లను తగిన మోతాదులో తాగాలి. ఇలా ఆహారపు అలవాట్లను పాటిస్తుంటే కిడ్నీలు శుభ్రంగా ఆరోగ్యంగా ఉంటాయి.

# విద్యుత్తు, రెవెన్యూ అధికారులు అందుబాటులో ఉండాలి.

హైదరాబాద్ పెన్ పవర్:వర్షాల నేపథ్యంలో విద్యుత్ రెవిన్యూ శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశించారు గురువారం రాయచోటిలోని తన క్యాంపు కార్యాలయంలో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలపై అధికారులతో నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఎప్పటికప్పుడు ప్రజలకు వర్ష సహాయక చర్యలు చేసేందుకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారుప్రజలసమస్యలు,అభ్యర్థనలు, వినతులు స్వయంగా విని తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి, సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం తమ ప్రధాన లక్ష్యమని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పలువురిని కలిసి తమ సమస్యలను వివరించగా, వాటిని పరిష్కరించేందుకు మంత్రి హామీ ఇచ్చారు.. ఈ సందర్భంగా పలువురు అధికారులు నాయకులు దుశాలవ, పుష్పగుచ్ఛమ్మలతో మంత్రి గారిని ఘనంగా సన్మానించారు.మాసాపేట రెడ్డివారిపల్లె ఒకటో వార్డుకు చెందిన రాయచోటి వైసిపి నాయకుడు పాలంపల్లె అయ్యావార్ రెడ్డి తో పాటు దాదాపు 20 కుటుంబాలు వైసీపీ ను వీడి టిడిపిలో చేరారు. పార్టీలో చేరిన వారందరికీ రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి రాబోయే రోజులలో వైసీపీ కార్యకర్తలతో పాటు నాయకులు కూడా వైసీపీ పార్టీ పై విశ్వాసం కోల్పోతున్నారు అన్నారు.. పల్లెసీమల అభివృద్ధికి అధికంగా నిధులు ప్రభుత్వం విడుదల చేస్తోందని గ్రామాలలో ఎక్కడ సమస్యలు ఉండకూడదని అందుకు అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్ కొండా భాస్కర్ రెడ్డి,రాయచోటి ఏఎంసీ చైర్మన్ అనుంపల్లి రాంప్రసాద్ రెడ్డి టిడిపి సీనియర్ నాయకులు గాజుల ఖాదర్ భాష,బోనమల ఖాదరవల్లి,రవి, జంగం రెడ్డి,వెంకటరామిరెడ్డి, కృష్ణారెడ్డి, శివారెడ్డి,జిలాని,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.కస్తూరిరాజుగారిపల్లి, పందేళ్లపల్లె,కుర్నూతల గ్రామాల టిడిపి నాయకులు కార్యకర్తలతో సమీక్ రాయచోటి పట్టణంలోనే స్థానిక మంత్రి క్యాంప్ కార్యాలయం నందు లక్కిరెడ్డిపల్లి మండలం కస్తూరిరాజుగారిపల్లి, పందేళ్లపల్లె,కుర్నూతల గ్రామాల టిడిపి నాయకులు కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించి, గ్రామాలలో సమస్యల గురించి అడిగి తెలుసుకున్న రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.పట్టణంలోనే చిత్తూరు రోడ్డు నందు గల ఎస్ ఆర్ కళ్యాణ మండపంలో జరిగిన నేరాళ్ళవంక వారి వివాహ వేడుకలలో టిడిపి నాయకుడు చిన్న ఆహ్వానం మేరకు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిలిభారీ వర్షాల నేపథ్యంలో షార్ట్ సర్క్యూట్ వల్ల పట్టణంలోనే మిస్టర్ చాయ్ షాప్ కాలిపోవడంతో వారికి ఆర్థిక సహాయం అందించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పట్టణంలోనే స్థానిక మంత్రి గారి క్యాంప్ కార్యాలయం నందు ఇటీవల భారీ వర్షాల కారణంగా పిడుగుపాటుకు గురైన షార్ట్ సర్క్యూట్ వల్ల మిస్టర్ చాయ్ షాపు కాలిపోయిన ఈరోజు ఆ షాపు యజమానికి ఎంఎన్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 50,000/- వేల రూపాయల ఆర్థిక సహాయం అందించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి . ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్ కొండ భాస్కర్ రెడ్డి టిడిపి నాయకులు గాజులు ఖాదర్ భాష మరియు శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.రాయచోటి పట్టణ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గ ప్రజల సమస్యలు,అభ్యర్థనలు, వినతులు స్వయంగా విని తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండి, సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం తమ ప్రధాన లక్ష్యమని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రిపలువురిని కలిసి తమ సమస్యలను వివరించగా, వాటిని పరిష్కరించేందుకు మంత్రి హామీ ఇచ్చారు.